ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ:29.11.2024 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలోని రామప్ప, నల్లమల్ల ప్రాంతాల్లో రెండు ఎకో టూరిజం ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.
2. వికారాబాద్ జిల్లా, లగచర్లలో ఫార్మా విలేజస్ కోసం భూములు సేకరించడానికి జారీ చేసిన నోటిఫికేషన్ ను తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తీసుకుంది.
3. ప్రత్యేక తెలంగాణ కోసం బిఆర్ఎస్ అధినేత చంద్రశేఖరరావు ఆమరణ దీక్ష చేపట్టి 15 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఆ పార్టీ ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా దీక్షా దివస్ పాటించింది.
4. గురుకుల పాఠశాలలను బిఆర్ఎస్ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటోందని మంత్రి కొండా సురేఖా ఆరోపించారు.

**TOURISM:**

రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మూలధన పెట్టుబడి పథకం కింద ప్రముఖ పర్యాటక కేంద్రాలను ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు తెలంగాణ రాష్ట్రంలో రెండు పర్యావరణహిత పర్యాటక ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ రెండు ప్రాజెక్టులను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం 141 కోట్ల 84 లక్షల రూపాయలను మంజూరు చేసింది. 73 కోట్ల 74 లక్షల రూపాయలతో రామప్ప ప్రాంతాన్ని, నల్లమల్ల లోని సోమశిల వెల్ నెస్ అధ్యాత్మిక కేంద్రాన్ని 68 కోట్ల 10 లక్షల రూపాయలతో అభివృద్ధి చేయనున్నారు. ఈ రెండు ప్రధాన పర్యాటక ప్రాజెక్టులను మంజురు చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ ప్రాజెక్టులు స్థానిక ఆర్థిక వ్యవస్థను పెంపొందిస్తాయని, స్థిరమైన పర్యాటకంతో ఉద్యోగాలు కల్పిస్తాయని అన్నారు.

**MSL**

**LAGACHARLA:**

వికారాబాద్ జిల్లా, లగచర్లలో ఫార్మా విలేజ్ కోసం జారీ చేసిన భూ సేకరణ ఉత్తర్వును ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఈ మేరకు ఒక అధికారిక ఉత్తర్వు జారీ చేశారు. ఆగస్ట్ 1వ తేదిన జారీ చేసిన నోటిఫికేషన్ ను ఇటీవల స్థానిక రైతులు వ్యతిరేకించిన కారణంగా విరమించుకున్నారు. ఈ ఉత్తర్వును వ్యతిరేకిస్తూ రైతులు నిరసన తెలపడం, లగచర్ల గ్రామంలో నిర్వహించిన గ్రామసభ లో ఉధృక్తత నెలకొనడం తెలిసిందే. ఈ సభలో రైతులు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అదనపు కలెక్టర్ లింగా నాయక్, తదితర అధికారులపై దాడికి దిగారు. ఈ దాడిలో డిఎస్పీ శ్రీనివాసరెడ్డి గాయపడ్డారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తో పాటు ఏడుగురిని అరెస్ట్ చేశారు. ఇలా ఉండగా, ఈ సంఘటనపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం నడిచింది. ఈ పరిణామాల నేపధ్యంలో ప్రభుత్వం భూసేకరణ ఉత్తర్వును ఉపసంహరించుకుంది.

**DESK**

**NARENDER:**

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి పై నమోదైన మూడు ఎఫ్ఐఆర్ లలో రెండిటిని హైకోర్టు కొట్టి వేసింది . లగచర్ల దాడి ఘటనపై బొమ్రస్ పేట పోలీసులు మూడు ఎఫైర్లు నమోదు చేశారు. లగచర్ల దాడి ఘటన లో వేర్వేరు కేసులు నమోదు చేయడాన్ని నరేందర్ రెడ్డి సవాల్ చేయడంతో న్యాయస్థానం రెండిటిని కొట్టి వేసింది. తీర్పును రిజర్వ్ చేసిన అనంతరం కోర్టు ఈరోజు ఆదేశాలు జారీ చేసింది.

**DESK**

**CM BONUS:**

సన్న రకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల చొప్పున రైతులకు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇవ్వడం వల్ల రైతులకు ఎకరాకు 10 వేల నుండి 12 వేల రూపాయల అదనపు ఆదాయం లభిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ చొరవతో వ్యవసాయం ఒక సంబరంగా మారుతుందని అపారమైన సంతృప్తి కలిగిస్తోందని ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

**X**

**PMMVY:**

తెలంగాణ రాష్ట్రంలో ప్రధానమంత్రి మాతృ వందన యోజన PMMVY పథకం అమలు చేయలేదని, ఈ పథకం కింద విడుదల చేయవలసిన పెండింగ్ నిధులేవి లేవని కేంద్ర మంత్రి సావిత్రి ఠాకూర్ తెలిపారు. లోక్ సభలో వరంగల్ ఎంపి కడియం కావ్య అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ 2022 ఏప్రిల్ 1వ తేది నుండే మహిళా శక్తి పథకాన్ని నిలిపివేశారని తెలియజేశారు.

**DESK**

**TIGER –ATTACK:**

ఆసిఫాబాద్ జిల్లా, కాగజ్ నగర్ మండలం నజురుల్ నగర్ లో పులి దాడిలో ఒక ఒక వ్యవసాయ మహిళ కార్మికురాలు మృతి చెందింది. ఈ ఘటనతో ఆమె మృతదేహంతో ఆమె కుటుంబ సభ్యులు కాగజ్ నగర్ అటవి కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. మహిళ కుటుంబానికి 10 లక్షల రూపాయల పరిహారం, బాధితురాలి భర్తకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగం కల్పిస్తామని అటవి శాఖ ధికారులు హామి ఇచ్చారు. అదనంగా ఆమె అంత్యక్రియలకు 20 వేల రూపాయల తక్షణ సహాయం అందజేశారు.

**PTC, ASF**

**ఉత్తమ్ కుమార్ రెడ్డి**

మహబూబ్ నగర్ జిల్లా, భూత్ పూర్ మండల కేంద్రంలో ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా రేపు నిర్వహించే రైతు పండగ ఏర్పాట్లను నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది అత్యధికంగా 66 లక్షల ఎకరాల్లో వరిసాగు జరిగిందని చెప్పారు.

స్ట్రింగర్, మహబూబ్ నగర్

**DEEKSHA DIVAS:**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం చంద్రశేఖరరావు చేపట్టిన నిరాహార దీక్ష ఈరోజుతో 15 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా దీక్షా దివస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కరీంనగర్ జిల్లాలో దీక్షా దివస్ పేరిట భారీ బహిరంగ సభకు బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముందు తిమ్మాపూర్, ఇల్లంతకుంట మండలంలో అమరవైరుల స్మారక స్థూపం వద్ద తారక రామారావు నివాళులర్పించారు. సిద్దిపేటలో మాజీ మంత్రి హరీష్ రావు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రంగదంపల్లిలో స్మారక స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. ఆదిలాబాద్ లో మాజీ మంత్రి జోగు రామన్న, జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన దీక్షా దివస్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదే విధంగా జోగులాబం గద్వాల జిల్లాలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ దీక్షా దివస్ ను నిర్వహించగా, వరంగల్ మాజీ మంత్రి ఎరబెల్లి దయాకరరావు ఈరోజును పురస్కరించుకుని కార్యక్రమాలు నిర్వహించారు. మహబూబాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రత్యేక సంబరాలు నిర్వహించింది. చంద్రశేఖరరావు విగ్రహం పాలతో అభిషేకం చేసి అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు. నల్గొండ లో మాజీ మంత్రి, సూర్యాపేట్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. యాదాద్రీ భువనగరి జిల్లాలో భువనగిరి టౌన్ లోని ప్రిన్స్ కార్నర్ జంక్షన్ లో దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

మాజీ ఆలేరు ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి, మాజీ భువనగిరి ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

**PTC, S**

**యాడ్ దీక్షా దివస్**

మంచిర్యాలలో జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు  బాల్క సుమన్, నాగర్ కర్నూల్ జిల్లాలో జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు, ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే కోవా లక్ష్మి, ఎమ్మెల్సీ లక్ష్మణరావు, కామారెడ్డిలో పార్టీ జిల్లా ఇంచార్జ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ కార్యక్రమాలు నిర్వహించారు.

**పిటిసి, లు**

**PONNAM:**

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ పట్లు ప్రజలు కృతజ్ఞతలు ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈరోజు  హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి మండలంలో కోటకొండ గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి...  సోనియా గాంధీ ఇవ్వకపోతే ప్రత్యేక తెలంగాణ ఏర్పడేదా అని బిఆర్ఎస్ ఆత్మ విమర్శన చేసుకోవాలని ఆయన కోరారు. తెలంగాణ సాధించేందుకు ఎన్నో త్యాగాలు చేశారని, పార్లమెంట్ లో ప్రజాస్వామ్యయుతంగానే తెలంగాణ బిల్లును ప్రవేశపెట్టారని ఆయన ఉద్ఘాటించారు.

**పిటిసి, వరంగల్**

**KONDA SUREKHA:**

రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతి విషయంలో ప్రతిపక్ష బిఆర్ఎస్ విమర్శలు చేస్తోందని, పెట్టుబడిదారుల్లో అభద్రతాభావాన్ని కల్పించేందుకు ప్రయత్నిస్తోందని రాష్ట్ర పర్యాటక, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖా ఈరోజు ఆరోపించారు. ఈరోజు హైదరాబాద్ లో విలేకరులతో మంత్రి మాట్లాడుతూ... రాజకీయ స్వలాభం కోసం వాంకిడి విద్యార్థిన అంశంపై మాజీ మంత్రి తారక రామారావు బురద జల్లే ప్రయ్త్నం చేస్తున్నారని మంత్రి ఆరోపించారు. అంతకుముందు, అధికారంలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం రెసిడెన్సియల్ విద్యా

సంస్థల సంక్షేమాన్ని పట్టించుకోలేదని మంత్రి అన్నారు. రాజకీయ స్వలాభం కోసమే గురుకుల విద్యా సంస్థలను బిఆర్ఎస్ ఉపయోగించుకుంటుదని మంత్రి ఆరోపించారు.

**MSL**

**సంక్షిప్త వార్తలు**

నిజామాబాద్ జిల్లా, ఇందలవాయి మండలం, నల్లవెల్లి గ్రామంలో 22 కోట్ల రూపాయలతో నిర్మించే రోడ్ల నిర్మాణ పనులకు రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో కొత్తగా నిర్మించిన పల్లె దవాఖానాను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయ మెట్ల నిర్మాణానికి శంకుస్థాపన కూడా చేశారు.

యాదాద్రీ భువనగరి జిల్లా రామన్నపేట్ ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు.

పిటిసి, నిజామాబాద్, హన్మకొండ, యాదాద్రీ

**MP-WGL:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే వరంగల్ ప్రజల చిరకాల స్వప్నమైన కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ సహకారమైందని వరంగల్ కాంగ్రెస్ ఎంపి కడియం కావ్య అన్నారు. 2025 ఆగస్టు నాటికి ఈ ఫ్యాక్టరి నిర్మాణం పూర్తవుతుందని సీనియర్ రైల్వే అధికారులు ప్రకటించారని ఆమె ఢిల్లీలో విలేకరులకు తెలియజేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు పదేళ్ల పాలనలో ఒక్కసారి కూడా ఢిల్లీలోని కేంద్ర నాయకులను ఎప్పుడూ కలవలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఏడాది జూలై, ఆగస్టు లో ఢిల్లీలో పర్యటించారని అన్నారు.

**DESK**

**ACCIDENT:**

సంగారెడ్డి జిల్లా, ఆందోల్ మండలంలో కన్సన్ పల్లి సమీపంలో ఓ రోడ్డు ప్రమాదంలో ఆర్టీసి బస్సు అదుపుతప్పి జాతీయ రహదారిపై ఉన్న డివైడర్ పై దూసుకెళ్లింది. ఈ బస్సు నారాయణ్ ఖేడ్ నుండి జోగిపేట వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో 50 మంది ప్రయాణికులు ఉండగా, అందులో 20 మందికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**PTC, SR**

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 29th NOV, 2024**
**JNR:HR (Released at 15:50) PAGE NO: 01**

**LAGACHERLA:** The Telangana government has withdrawn the land acquisition notification issued for the proposed Pharma Villages in Lagacherla, Vikarabad district. An official order was issued to this effect today. The notification, originally issued on August 1, aimed to acquire 632 acres of land belonging to 580 farmers in Lagacherla.However, local farmers have been protesting against the land acquisition for some time. The situation escalated during a gram sabha (village meeting) organized in Lagacherla village, Dudyala Mandal, Vikarabad district, which resulted in chaos. Farmers attempted to attack District Collector Prateek Jain, Additional Collector Lingya Nayak, Sub-Collector Umashankar Prasad, and KADA (Kodangal Area Development Authority) Special Officer Venkat Reddy with sticks and stones. While the Collector and Additional Collector managed to escape unharmed, Special Officer Venkat Reddy sustained serious injuries. DSP Srinivas Reddy, who tried to rescue him, was also attacked. Following the incident, the police registered cases and arrested several individuals, including former BRS MLA Patnam Narender Reddy. Meanwhile, the incident led to a war of words between the ruling and opposition parties. In light of these developments, the government has decided to withdraw the land acquisition notification in Lagacherla. (DESK) 18

**KISHAN REDDY:** Union Minister G Kishan Reddy said that the modernized Cherlapally railway station will be inaugurated soon. The new satellite terminal at the station, developed at Rs 428 crore, will have 5 lifts and 5 escalators connecting all platforms, Reddy said. Officials expect 25 pairs of trains to ply on a total of 19 lines, which will reduce congestion at Kachiguda, HYD, and SEC stations. (DESK) 5

**CM- BONUS:** Chief Minister, Revanth Reddy, stated that the state government's bonus of ₹500 per quintal for fine variety rice is providing an additional income of ₹10,000 to ₹12,000 per acre for farmers. He mentioned on 'X' that this initiative, which turns agriculture into a celebration, brings immense satisfaction. (X) 4



**ACCIDENT:** In a road accident near Kansanpalli in Andole Mandal, Sangareddy district, an RTC bus lost control and collided with a divider on the national highway, leaving around 20 people injured. The bus was traveling from Narayankhed to Jogipet and was reportedly carrying more than 50 passengers. The injured have been shifted to Jogipet Government Hospital for treatment.PTC/SR5

**MP-WGL:** The Warangal Congress MP, Kadiyam Kavya, stated that the long-cherished dream of the people of Warangal—the Kazipet Coach Factory—has been realized, thanks to the special initiative of Chief Minister Revanth Reddy. She informed reporters in Delhi that senior railway officials have announced that the construction of the factory will be completed by August 2025. She also remarked that while KCR (the previous Chief Minister) never met central leaders in Delhi during his 10 years in office, Revanth Reddy visited Delhi in July, August last year, and March this year to meet Union ministers and successfully secured the establishment of the coach factory, fulfilling a key promise made during the state bifurcation. Kavya further highlighted that alongside the coach factory, other developments like the airport, wellness center, and tribal university are propelling Warangal into becoming a second capital of Telangana with rapid progress. Another MP Mallu Ravi stated that BRS leaders are criticizing Chief Minister Revanth Reddy's visits to Delhi, but it is because of these visits that all these initiatives have been realized. (DESK) 15

**NARENDER:** The High Court has quashed two out of the three FIRs registered against Kodangal's former MLA and BRS leader, Patnam Narender Reddy. The Bomraspet police had filed three FIRs related to the Lagcherla attack incident. Narender Reddy challenged the filing of multiple cases for the same incident in the High Court. After reserving its judgment, the court issued its orders today.DESK5

**PONNAM:**Minister Ponnam Prabhakar stated that people should remain grateful to Sonia Gandhi for granting Telangana. Speaking to the media in Kottakonda village of Bheemadevarapalli Mandal in Hanumakonda district, he urged the BRS to introspect whether separate Telangana was realized if Sonia had not taken the initiative. He also emphasized that many sacrifices were made

for the realization of Telangana, and the Telangana Bill was introduced democratically in Parliament. PTC/WGL 6

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 29th NOV, 2024**

**JNR:HR (Released at 16:18) PAGE NO: 03**

**KTR:** BRS leader K.T. Rama Rao stated that the formation of Telangana was not due to anyone granting it but was achieved through the collective struggle of the people under KCR's leadership. He recalled that 15 years ago, KCR undertook an indefinite hunger strike for the creation of Telangana, which marked the beginning of an intense movement. KTR tweeted that KCR's leadership remains an inspiration not only for them but also for future generations. (X) 6

**DEEKSHA DIVAS:** On the occasion of the 15th anniversary of BRS party chief K. Chandrashekar Rao's indefinite hunger strike for the formation of Telangana state, BRS cadres observed Diksha Divas across the state today. Rallies, social, and cultural programs were organized in all district headquarters to mark the event. In Karimnagar district, a grand public meeting was held under the name Diksha Divas, with TRS Working President K.T. Rama Rao (KTR) attending as the chief guest. Before the event, KTR paid tributes at the Martyrs' Memorial in Ellanthakunta Mandal's Thimmapur. The event also featured audio-visual presentations showcasing Karimnagar's development and key moments from the Telangana movement. In Siddipet, former minister Harish Rao offered floral tributes to the Telangana Talli statue and honored the martyrs at the Rangadhampalli Martyrs' Memorial. In Adilabad, former minister Jogu Ramanna participated in the Diksha Divas programs held in the district headquarters. Similarly, in Jogulamba Gadwal, former MLC Karne Prabhakar led the observance of Diksha Divas. In Warangal, former minister Errabelli Dayakar Rao organized events to commemorate the day. In Mahabubabad, the BRS party office hosted a unique celebration where milk was poured over a portrait of KCR, and tributes were paid to martyrs at the memorial. In Nalgonda, former minister and Suryapet MLA Jagadish Reddy participated in the program, emphasizing that Telangana's existence is its political safeguard. In Yadadri Bhuvanagiri, Diksha Divas was held at the Prince Corner Junction in Bhuvanagiri town. Former Alair MLA Sunitha Mahender Reddy and former Bhuvanagiri MLA Shekar Reddy were among those present. (PTCs) 23

**ALL INDIA RADIO: HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 29th NOV, 2024**

**JNR:HR (Released at 16:38) PAGE NO: 04**

**PMMVY:** Union Minister Savitri Thakur stated that the Pradhan Mantri Matru Vandana Yojana (PMMVY) scheme has not been implemented in Telangana, and there are no pending funds to be released to the state under this scheme. She

further informed the Lok Sabha, in response to a question raised by Warangal MP Kadiyam Kavya, that the Mahila Shakti scheme was discontinued from April 1, 2022. (DESK) 5

**AINU:** The Asian Institute of Nephrology and Urology (AINU), Hyderabad has introduced Rezum Water Vapor Therapy, a new treatment for prostate enlargement. This therapy is ideal for young to middle-aged men with moderate prostate issues and offers an alternative to traditional surgeries. Dr. C. Mallikarjuna, Managing Director of AINU, stated that this treatment is safer for patients with heart conditions or those on blood-thinning medications. After the procedure, patients require minimal recovery time, including a short period of antibiotics, pain relief, and a temporary catheter. (DESK) 8

**INTER:** To control high fees charged by corporate and private junior colleges, the Telangana government will launch an online admission system for junior colleges starting next year. This centralized system will replace the current manual process and make admissions easier for students and parents. Before launching online admissions, the government plans to fix a new fee structure and regulate fees in private and corporate junior colleges to make education more affordable for families. The online junior college admission system will be similar to the Degree Online Services Telangana (DOST), used for undergraduate admissions.(DESK)8

**CANTEEN:** As part of the Indira Mahila Shakti program, a newly established Nakshatra Indira Mahila Shakti Canteen was inaugurated in Kazipet, Hanamkonda district by Warangal Commissioner Dr. Ashwini Tanaji Wakade and Warangal West MLA Naini Rajender Reddy today. Speaking on the occasion, MLA Naini Rajender Reddy emphasized that the food served in the Mahila Shakti Canteens should reflect the quality and taste of homemade, prioritizing hygiene and quality standards.(PTC/WGL 6



**TIGER –ATTACK:** In a tragic incident in Najrul Nagar, Kagaznagar Mandal of Asifabad district, a an agriculture woman worker was killed in a tiger attack. Following the incident, her family staged a protest in front of the Kagaznagar Forest Department office. Forest officials assured the family of ₹10 lakh compensation and an outsourcing job for the victim’s husband. Additionally, ₹20,000 was provided immediately for funeral expenses.(PTC/KASF) 6

**TOURISM:** Central government today sanctioned two eco-tourism projects to Telangana under the State/Union Territories for Capital Investment (SASCI) scheme, to develop iconic tourist destinations to global standards. The government sanctioned 141.84 Crore rupees for developing these 2 projects. Ramappa Region Sustainable Tourism Circuit will be developed at a cost of

73.74 crore rupees and Somasilla Wellness & Spiritual Retreat at Nallamala will be developed at a cost of 68.10 crore rupees. Thanking Prime Minister Narendra Modi for sanctioning two major tourism projects, Union Coal Mines Minister G Kishan Reddy said these projects will boost the local economy and provide jobs through sustainable tourism. ----MSL 9

**KONDA SUREKHA:** State Environment and Forests Minister Konda Surekha today alleged that the opposition BRS is trying to create insecurity among investors and criticising the state government on every matter. Addressing the media conference in Hyderabad, the minister alleged that the BRS and former Minister K Taraka Ramarao is indulging in mudslinging over Vankhidi student issue for political gains. The Minister said the earlier, BRS government did not bother for the welfare of the residential educational institutions when it was in power. She said all the allegations levelled by BRS will be probed and the responsible will be punished. The minister further alleged that the BRS is making use of Gurukul schools for political gains. ---MSL 10

**ALL INDIA RADIO: HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 29th NOV, 2024**

**JNR:HR (Released at 17:22) PAGE NO: 06**

**HEADLINES**

1. Telangana Government has withdrawn land acquisition notification issued for the proposed Pharma Villages in Lagcherla Vikarabad District.
2. Union Minister Kishan Reddy said that Central government sanctioned two eco tourism projects to Telangana in Ramappa and Nallamala regions.
3. BRS today observed Deeksha divas across the State to mark the 15th anniversary of party chief K Chandrasekhar Rao's indefinite hunger strike for the formation of Telangana State.
4. Minister Konda Surekha alleged that BRS is making use of Gurukul schools for political gains.

**ORDER**

LAGACHERLA – NARENDAR - TOURISM – CM BONUS – PMMVY – MP WGL – TIGER ATTACK-

**BREAK**

DEEKSHA DIWAS – KONDA SUREKHA – ACCIDENT – CANTEEN - AINU - INTER – KISHAN REDDY - PONNAM - KTR - OTHER ITEMS IF ANY...